వేములవాడ టౌన్: రాజన్న ఆలయ కార్యాలయంపై జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఈవో రామకృష్ణ

సిరిసిల్ల రూరల్: పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

వేములవాడ: అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, అధికారులు

సిరిసిల్ల టౌన్: మున్సిపల్ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న చైర్‌పర్సన్, ప్రజాప్రతినిధులు

ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను ఆదివారం జిల్లాలో ఘనంగా జరుపుకొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు ముప్పన్నెల జెండాను ఎగురవేశారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు సబ్బండవర్గాల ప్రజలు నివాళులర్పించారు. పలు చోట్ల ఆయా పార్టీల నాయకులు సంబురంగా పటాకులు కాల్చి.. స్వీట్లు పంచి దశాబ్ది సంబురాలను జరుపుకొన్నారు.
– రాజన్న సిరిసిల్ల, జూన్ 2 (నమస్తే తెలంగాణ)

సిరిసిల్ల టౌన్: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండావిష్కరించిన అనంతరం నినదిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- అంబరాన్నంటిన ఆవిర్భావ సంబురాలు
- ఊరూరా రెపరెపలాడిన ముప్పన్నెల జెండా
- అమరులను స్మరించుకుంటూ వేడుకల్లో పాల్గొన్న సబ్బండవర్గాల ప్రజలు

వేములవాడ, జూన్ 2: పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. సబ్ కోర్టు ఇన్‌చార్జి న్యాయమూర్తి రాధిక జశ్వాల్, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, ఆర్డీవో రాజేశ్వర్, డీఎస్పీ నాగేంద్రాచారి, ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ రేగులపాటి మహేశ్‌రావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రమోద్‌కుమార్, ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ కనకయ్య, పట్టణ సీఐ వీరప్రసాద్, సెస్ డైరెక్టర్ నామాల ఉమా, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

కోనరావుపేట, జూన్ 2: మండల వ్యాప్తంగా రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్‌రావు, ఎంపీడీవో శశికళ, ఎస్ఐ ఆంజనేయులు, వైద్యాధికారి వేణుమాధవ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

గంభీరావుపేట, జూన్ 2: మండలంలో ఎంపీపీ వంగ కరుణ, తహసీల్దార్ భూపతి, ఎస్ఐ రామ్మోహన్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హమీద్, హెచ్ఎంలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. వేడుకల్లో ఎంపీడీవో రాజేందర్, సెస్ డైరెక్టర్ నారాయణరావు, వైస్ఎంపీపీ దోసల లత, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు కమటం రాజేందర్ పాల్గొన్నారు.

చందుర్తి, జూన్ 2: మండల వ్యాప్తంగా తెలంగాణ దశాబ్ది వేడుకలను జరుపుకొన్నారు. ఎంపీపీ బైరగోని లావణ్య, సీఐ వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎల్లయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. వేడుకల్లో ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రదీప్‌కుమార్, తమసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ శ్రీకాంత్, వైస్ఎంపీపీ అబ్రహం, కోఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్, బైరగొని రమేశ్ ఉన్నారు.

సిరిసిల్ల టౌన్, జూన్ 2: జిల్లా కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కొత్త బస్టాండ్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పూలమాల వేశారు. అనంతరం అక్కడి నుంచి పాత బస్టాండ్‌లోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, జూన్ 2: తంగళ్లపల్లి మండలంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జరుపుకొన్నారు. ఎంపీపీ పడిగెల మానస, తహసీల్దార్ వెంకటలక్ష్మి, సింగిల్‌విండో చైర్మన్ కోడూరి భాస్కర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేడుకల్లో ఎంపీడీవో రాజు, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, ఎంపీటీసీలు దుర్గాప్రసాద్, సిలువేరి ప్రసూన, గుగ్గిళ్ల లావణ్య, నాయకులు పడిగెల రాజు, అంకారపు రవీందర్, సిలువేరి నర్సయ్య, బండి జగన్, బుస్స లింగం, పూసపల్లి సరస్వతి, సూపరిండెంట్ విజేందర్‌రెడ్డి, భానుమూర్తి, ఉన్నారు. అలాగే తాడూరులోని జిల్లా పోలీస్‌హెడ్ క్వార్టర్స్ ఎస్పీ అఖిల్‌మహాజన్, సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో పీఏసీఎస్ చైర్మన్లు జీల కిషన్‌యాదవ్, బండి దేవదాస్‌గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేడుకల్లో కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, పోచవేని సత్య, పోచవేని ఎల్లయ్య, బుర్ర లక్ష్మి, బుర్ర మల్లికార్జున్, ఒగ్గు ఉమ, ఒగ్గు రాజేశం, నాయకులు వొజ్జల అగ్గిరాములు, గొల్లపల్లి బాలయ్యగౌడ్, దడిగెల శ్రావణ్‌రావు, ఎరవెల్లి వెంకటరమణారావు, రమేశ్‌రావు, శ్రీనాథరావు ఉన్నారు.

వేములవాడ టౌన్, జూన్ 2: వేములవాడ రాజన్న ఆలయ కార్యాలయంపై ఈవో రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా ఎస్పీఎప్ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించారు. అలాగే రాజన్న ఆలయ సంస్కృత విద్యాసంస్థలో కూడా ఈవో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఇల్లంతకుంట, జూన్ 2: మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో రాష్ట్ర అవతరణ వేడుకలు జరుపుకొన్నారు. మండల పరిషత్‌పై ఎంపీపీ వెంకటరమణారెడ్డి, పంచాయితీ కార్యాలయాల్లో ప్రత్యేకాధికారులు జెండాలను ఆవిష్కరించారు.

బోయినపల్లి, జూన్ 2: మండలంలో రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో జయశీల, ఎంపీవో గంగాతిలక్, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, హెచ్ఎంలు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొండయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమణారెడ్డి జెండాను ఆవిష్కరించారు.

ముస్తాబాద్, జూన్ 2: మండల పరిషత్‌లో ఎంపీపీ జనగామ శరత్‌రావు, సెస్ కార్యాలయం లో డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. 11వ వసంతంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంలో ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

రుద్రంగి, జూన్ 2: పలు గ్రామాల్లో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ గంగం స్వరూపరాణి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, ప్రత్యేకాధికారి నాటరాజ్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకల్లో జడ్పీటీసీ గట్ల మీనయ్య, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో నాటరాజ్, నాయకులు గంగం మహేశ్, తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, మంచె రాజేశం, మాడిశెట్టి ఆనందం, చెప్యాల గణేశ్, గడ్డం శ్రీనివాస్, జమీలాబేగం, దయ్యాల కమలాకర్, నాయిని రాజేశం, లక్కాకుల రమేశ్, గొళ్లెం నర్సింగ్, కొడగంటి శ్యామ్, పూదరి శ్రీనివాస్, ఉప్పులూటి గణేశ్, బోయిని చంద్రయ్య, సింగారపు గంగారెడ్డి, నరేశ్, మోహన్, పెద్దులు, మనిదీప్, తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి, జూన్ 2: మండల కేంద్రంతోపాటు

ఉద్యమకారులకు సన్మానం

ఇల్లంతకుంట, జూన్ 2: రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న పలువురు నాయకులను ఎంపీపీ వెంకటరమణారెడ్డి మండల పరిషత్ ఆవరణలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ మలిదశ పోరాటంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసినవారికి ప్రభుత్వం సముచిత న్యాయం చేస్తుందన్నారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు, ఉద్యమకారుడు ఓరుగంటి ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో ఎన్నో గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నామన్నారు. ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. ఇక్కడ ఎంపీటీసీలు ఒగ్గు నర్సయ్య, తీగల పుష్పలత, పల్లె ముత్యంరెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, ఉద్యమకారులు ఏనుగుల బుచ్చయ్య, కూనబోయిన లక్ష్మణ్, ఎండ్ర చందన్, ముబిన్, నాగరాజు, అవారు బాలయ్య, గోలుకోండ శంకర్ ఉన్నారు.

కోనరావుపేట: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ విజయప్రకాశ్‌రావు

చందుర్తి: వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ లావణ్య, ప్రజాప్రతినిధులు

వేములవాడ రూరల్: సహకార సంఘంలో జెండాను ఆవిష్కరిస్తున్న చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి

రుద్రంగి: జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ స్వరూపారాణి

గంభీరావుపేట: మండల పరిషత్‌లో జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ వంగ కరుణ

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి మండల పరిషత్ ఆవరణలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మానస

ఎల్లారెడ్డిపేట: జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పిల్లి రేణుక, పక్కన నాయకులు, ప్రజాప్రతినిధులు

ఇల్లంతకుంట: మండల కేంద్రంలో ఉద్యమకారులను సన్మానిస్తున్న ఎంపీపీ వెంకటరమణారెడ్డి

ముస్తాబాద్: జెండాను ఆవిష్కరించి జాతీయ గీతం అలపిస్తున్న సెస్ డైరెక్టర్, నాయకులు

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఆర్టీసీ బస్సు ఢీకొని హెచ్ఎం మృతి

సత్తవ్వ (ఫైల్)

వేములవాడ రూరల్, జూన్ 2: మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిట్ ప్రధానోపాధ్యాయురాలు సత్తవ్వ రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం స్థానిక పాఠశాలలో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాల్లో పాల్గొన్ని జెండా ఆవిష్కరణ చేపట్టారు. అనంతరం ద్విచక్రవాహనంపై కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెలిచాలకు బయలుదేరింది. ఈ క్రమంలో వెలిచాల వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడింది. స్థానికులు కరీంనగర్‌లోని ఓ దవాఖానకు తీసుకెళ్లగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. సత్తవ్వ మృతితో శాత్రాజుపల్లి గ్రామస్తులతోపాటు విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు మృతి చెందడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

కోనరావుపేట, జూన్ 2: నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని ఏవో వెంకట్రావమ్మ హెచ్చరించారు. మామిడిపల్లి, బావుసాయిపేట, వట్టిమల్ల, మరిమడ్ల గ్రామాల్లోని ఫర్టిలైజర్ దుకాణాలను ఏఏస్ఐ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆదివారం ఆమె తనిఖీ చేశారు. రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత రసీదు పొందాలన్నారు.

కల్యాణం.. కమనీయం

వేములవాడ టౌన్, జూన్ 2: పట్టణంలోని మూలవాగులో గల గంగాభవానీ దేవాలయంలో ఆదివారం శ్రీ గంగాపార్వతీ రాజరాజేశ్వర కల్యాణ మహోత్సవం గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పంపరి శంకర్ ఆధ్వర్యంలో కనులపండువగా నిర్వహించారు. భక్తులు వేడుకకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేడుకల్లో బీఆర్ఎస్ నాయకుడు రామతీర్థపు రాజు, కౌన్సిలర్లు నరాల శేఖర్, జోగిని శంకర్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు పంపరి శంకర్, దేవయ్య, కూర అంజయ్య, కూర లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న నాయకులు

అ'పూర్వ' సమ్మేళనం

- రోజంతా సందడిగా గడిపిన పూర్వ విద్యార్థులు
- గురువులకు ఆత్మీయ సన్మానం

కోనరావుపేట: మరిమడ్లలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

చందుర్తి: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, టీచర్లు

కోనరావుపేట, జూన్ 2: మరిమడ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు (2006-07లో ఎస్సెస్సీ బ్యాచ్) ఆదివారం సమావేశమయ్యారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. అలాగే మామిడిపల్లి శ్రీ సీతారామస్వామి ఆలయ ఆవరణలో బావుసాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు (2010-11లో ఎస్సెస్సీ బ్యాచ్) విద్యార్థులు సమావేశమయ్యారు. వేదికను ఏర్పాటు చేసుకుని తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. అనంతరం గురువులను సన్మానించి జ్ఞాపికను అందించారు. రోజంతా ఉత్సహంగా గడిపారు.

చందుర్తి, జూన్ 2: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల (2001-2002లో ఎస్సెస్సీ బ్యాచ్) సమ్మేళనం నిర్వహించారు. ఒకరికొకరు పలకరించుకుంటూ గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను సన్మానించారు. ఇక్కడ ఉపాధ్యాయులు సీ సుధాకర్, సాంబశివరావు, విజయ్, సేనారెడ్డి, రఘుపతిరావు, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, అంజయ్య, తదితరులు ఉన్నారు.

మానవతా దృక్పథంతో వ్యవహరించాలి: ఏఎస్పీ

రాజన్న సిరిసిల్ల, జూన్ 2 (నమస్తే తెలంగాణ): ప్రతిఒక్కరూ జంతువులపై మానవతా దృక్పథంతో వ్యవహరించాలని అదనపు ఎస్పీ చంద్రయ్య సూచించారు. కలెక్టరేట్‌లో ఆదివారం జరిగిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని తన కార్యాలయానికి వెళ్తుండగా, కొత్త చెరువు వద్ద రోడ్డుపై మృతి చెందిన శునకాన్ని గుర్తించారు. వెంటనే తన వాహనం ఆపి స్వయంగా శునకాన్ని రోడ్డు పక్కకు తొలగించేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో గాయపడి కొన ఊపిరితో ఉన్న శునకాలను గుర్తించి వాటిని పక్కకు పెట్టాలన్నారు.

మృతిచెందిన శునకాన్ని రోడ్డు పక్కకు తొలగిస్తున్న ఏఎస్పీ

పల్లిమక్తలో ట్రాక్టర్లకు నిప్పు

కోనరావుపేట, జూన్ 2: పల్లిమక్తలో ఆలిపిరి ఆదిరెడ్డి అనే రైతుకు చెందిన ట్రాక్టర్‌తోపాటు మరో వ్యక్తి ట్రాక్టర్‌కు దుండగులు ఆదివారం నిప్పంటించారు. రోజు మాదిరిగానే ట్రాక్టర్లను ఆదిరెడ్డి పశువుల కొట్టం వద్ద ఉంచారు. ఈ క్రమంలో గుర్తు రాత్రి సమయన నిప్పంటించడంతో ట్రాక్టర్ కొంతమేర కాలిపోయింది. దీంతో బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

'నందీశ్వర కాంప్లెక్స్' గదుల తనిఖీ

వేములవాడ టౌన్, జూన్ 2: రాజన్న ఆలయానికి సంబంధించి నందీశ్వర కాంప్లెక్స్‌లో గల వసతి గదులను ఆలయ ఈవో రామకృష్ణ ఆదివారం తనిఖీ చేశారు. వసతుల వివరాల గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా మెరుగైన సేవలందించాలని ఉద్యోగులను ఆదేశించారు. ఆయన వెంట ఆలయ ఈఈ రాజేశ్, ఏఈవోలు సంకెపల్లి హరికిషన్, జయకుమారి, ఏఈలు , పర్యవేక్షకులు ఉన్నారు.

రాజన్న ఆలయంలో రద్దీ

వేములవాడ టౌన్, జూన్ 2: రాజన్న ఆలయం ఆదివారం రద్దీగా కనిపించింది. సుమారు 20వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని గర్భగుడిలో ఆర్జిత సేవలైన రద్దు చేశారు. పవిత్ర ధర్మగుండంలో స్నానాలు ఆచరించి భక్తులు కల్యాణకట్టలో తలనీలాలను సమర్పించుకున్నారు. రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకున్నారు. క్యూలైన్ల మీదుగా ఆలయంలోనికి ప్రవేశించి స్వామివారిని దర్శించుకున్నారు.రాజన్నకు దాదాపు 16 లక్షలకు పైగా ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. కాగా, స్వామివారిని సికింద్రాబాద్ గణపతి ఆలయ ఈవో వినోద్‌రెడ్డి దర్శించుకున్నారు.

కంకణ బద్ధులై పని చేయండి

హెడ్‌కానిస్టేబుల్‌కు ఉత్తమ సేవా పతకం అవార్డు అందజేస్తున్న ఎస్పీ

రాజన్న సిరిసిల్ల, జూన్ 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర భవిష్యత్‌కు బలమైన పునాది వేసేందుకు కర్తవ్య నిర్వహణలో కంకణబద్ధులై పని చేయాలని ఎస్పీ అఖిల్‌మహాజన్ సిబ్బందికి పిలుపునిచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని హెడ్‌క్వార్టర్‌లో ఆదివారం రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండా విష్కరించిన అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ చూపిన సిబ్బందికి ఉత్తమ సేవా పథకాలు అందజేశారు. శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు చంద్రశేఖర్, నాగేంద్రాచారి, సర్వర్, ఆర్ఐలు యాదగిరి, రమేశ్, రఘుపతి, శ్రీనివాస్, వీరప్రతాప్, శ్రీనివాస్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ సేవా పథకాలు పొందిన సిబ్బంది వీరే..

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీస్‌శాఖలో ప్రతిభ చూపిన వారికి ఎస్పీ అఖిల్‌మహాజన్ సేవా పథకాలు అందించారు. వారిలో పుల్కం శ్రీనివాస్ (సిరిసిల్ల), జీ ప్రభాకర్ (రుద్రంగి), పీ మహేందర్ (సిరిసిల్ల), జీ తిరుపతి(సిరిసిల్ల), జీ ప్రభాకర్ (సిరిసిల్ల), తదితరులు ఉన్నారు.

ఈదురుగాలుల బీభత్సం

చందుర్తి, జూన్ 2: జిల్లాలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. మెరుపులు, ఉరుములతో ఈదురు గాలులు వీయగా కోరుట్ల-వేములవాడ ప్రధాన రహదారిపై చెట్లు నేలవాలయి. దీంతో ప్రయాణికులకు ఇబ్బందిపడ్డారు. సుమారు గంటపాటు వర్షం పడటంతో పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. అధికారులు వెంటనే మరమ్మతులు చేసి విద్యుత్‌ను పునరుద్ధరించారు.

ఇల్లంతకుంట, జూన్ 2: వంతడుపుల గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ఓ రేకులషెడ్డుపై చెట్టు కూలింది. అలాగే ఈదురు గాలులతో రేకులషెడ్డు పూర్తిగా లేచిపోయాయి. కాగా, వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ రేకులషెడ్డును పరిశీలించారు.

ఇల్లంతకుంట: కూలిన రేకుల షెడ్డును పరిశీలిస్తున్న వైస్ఎంపీపీ